www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక


నంద్యాల లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు సందీప్ కుమార్.


నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కోశాధికారి సురేష్.


నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యదర్శి మేడా చంద్రశేఖర్

**నంద్యాల,జూన్13.అక్షర టైమ్స్:-** నంద్యాల లయన్స్ క్లబ్ 2026 -27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నంద్యాల లయన్స్ క్లబ్ ఎన్నికల కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ సమాఖ్య మాజీ చైర్మన్ ఏ.వి.ఆర్.ప్రసాద్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ రవి కృష్ణ,సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, డాక్టర్ సహదేవుడు, ఆడిటర్ గోపాలకృష్ణమూర్తి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.అధ్యక్షులుగా ముదియనూర్ సందీప్ కుమార్,కార్యదర్శిగా మేడా చంద్రశేఖర్,కోశాధికారిగా సురేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఉపాధ్యక్షులుగా పోసిన సుబ్బారావు,కూర ప్రసాద్,ఇమ్మడి వెంకట రామకృష్ణుడు ఎంపికయ్యారు. మిగతా కార్యవర్గాన్ని నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ సభ్యులు మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 1970 సంవత్సరంలో ప్రారంభించబడిందని, గత 56 సంవత్సరాలుగా నంద్యాల లయన్స్ క్లబ్ ప్రజలకు అనేక రకాల సేవా కార్యక్రమాల్ని నిరంతరంగా కొనసాగిస్తూ వస్తున్నదని అన్నారు.నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన సందీప్, చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో లయన్స్ క్లబ్ తరఫున సామాజిక సేవా కార్యక్రమాలు, దివ్యాంగులకు, వృద్ధులకు సహాయ కార్యక్రమాలు, పర్యావరణ, విద్య ,సాంస్కృతిక ,క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

## ఐఐటీ 27వ ర్యాంకు సాధించిన బంజారా విద్యార్థికి ఘన సన్మానం

**చెన్నై ఐఐటీలో సీటు సాధించిన ధార్మిక్ వెంకట్ నాయక్‌ను అభినందించిన జడ్పీటీసీ**



**వేంపల్లె,జూన్13.అక్షర టైమ్స్:-** మండలంలోని బక్కన్నగారిపల్లె గ్రామానికి చెందిన బంజారా గిరిజన విద్యార్థి ధార్మిక్ వెంకట్ నాయక్ ఐఐటీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా 27వ ర్యాంకు సాధించి చెన్నై ఐఐటీలో సీటు పొందారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థి దేశవ్యాప్తంగా అత్యుత్తమ ర్యాంకు సాధించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. బక్కన్నగారిపల్లె గ్రామం నుంచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం వేంపల్లె మండలానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. ధార్మిక్ వెంకట్ నాయక్ భవిష్యత్తులో ఇదే కృషి, పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి సివిల్ సర్వీసెస్‌లో ప్రతిభ కనబరిచి ఐఏఎస్ అధికారి కావాలని ఆకాంక్షించారు. తన గ్రామానికి, మండలానికి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అవసరమైతే తనను సంప్రదించాలని, విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ స్పెషల్ క్యాంపులు ప్రారంభం

**ఓటర్ల జాబితా మ్యాపింగ్, డూప్లికేట్ ఎంట్రీల సవరణకు చర్యలు**

**బీఎల్ఓలతో ఎన్యుమరేషన్**



**వేంపల్లె,జూన్13.అక్షర టైమ్స్:-** మండలంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపులు ప్రారంభమయ్యాయి. జూన్ 13, 14 తేదీల్లో మండల పరిధిలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం నుంచి బీఎల్ఓల ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్ఓలు, సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో మండలంలోని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎన్యుమరేషన్, మ్యాపింగ్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఓటర్ల జాబితాలో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలను గుర్తించడం, చిరునామా మార్పులు నమోదు చేయడం, మరణించిన ఓటర్ల పేర్లను తొలగించడం, అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయడం వంటి సవరణ పనులు చేపడుతున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బీఎల్ఓలు వివరాలు సేకరిస్తున్నారు. ప్రజలు తమ ఓటరు గుర్తింపు కార్డు తో సహకరించి స్పెషల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం

**కృత్తికా నక్షత్రం సందర్భంగా వేదమంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహణ**



**వేంపల్లె,జూన్13.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం కడు రమణీయంగా, భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం కృత్తికా నక్షత్రం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేదమంత్రోచ్చారణల మధ్య ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శేషగిరిరావు తెలిపారు. బెంగళూరుకు చెందిన ఓ భక్తుడి సహకారంతో నిర్వహించిన ఈ వేడుకలో స్వామి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి శింగనమల సాంబశివుడు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## చెన్నకేశవ కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం డిమాండ్




**బ్రహ్మంగారిమఠం,జూన్13అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో నివాసము అంటూ చేపల వేట జీవన ఆధారంగా బ్రతికే కందుకూరి పెద్ద చెన్నకేశవ శుక్రవారం నాడు చేపల వేటకు వెళ్లిన నేపథ్యంలో మరణించడం జరిగిందని అతని కుటుంబాన్ని మత్స్యకారుల సంఘం సొసైటీ ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి శివకుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శనివారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ....చెన్నకేశవ ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని అందులో రెండో పాపకు హార్టులో హోల్ ఉందని అదేవిధంగా ఆయన భార్యకు క్యాన్సర్ ఉందని మీరందరు కూడా చెన్నకేశవ చేపల వేటకు వెళ్లడం ద్వారా వచ్చే ఆదాయంతోనే జీవనం గడుపుతున్నారని కుటుంబ యజమాని అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబం దిక్కులేనిది అయిందని కుటుంబంలో ఇద్దరు అనారోగ్యంతో ఉండడంతో వారి ఆర్థిక పరిస్థితి, ఇబ్బందికరంగా తయారైందని కావున మత్స్య కార్మికుల సంఘం సొసైటీ ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకొని వారి అనారోగ్యానికి మెరుగైన చికిత్స అందించాలని వారి కుటుంబ పోషణకు 25లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందివాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సన గోవింద్, రెబ్బ నరసింహులు, నాయకులు ఎద్దు రాహుల్, అరవింద్, రాజశేఖర్, దేవ, లు పాల్గొన్నారు.

# 2010 కన్నా ముందు అపా యింట్ అయిన ఉపాధ్యా యులకు టెట్ ను రద్దు చేయాలి




**నంద్యాల,జూన్13.అక్షర టైమ్స్:-** 2010 కన్నా ముందు నియామకం పొందిన ఉపాధ్యాయు లకు టెట్ ను రద్దు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర సహా ధ్యక్షుడు కే సురేష్ కుమార్ డిమాండ్ చేశారు.నంద్యాల యూటీఎఫ్ జిల్లా కార్యాల యం లో జరిగిన కార్య వర్గ సమావేశం కు ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ 1న విద్యాహక్కు చట్టం ప్రకారంగా అందరూ టెట్ పాస్ కావాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, కానీ విద్య హక్కు చట్టం 2009లో వచ్చిందని మరి అంతకన్నా ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ తో సంబంధమే లేదని వారు అన్నారు. 52 ఉపాధ్యాయ సంఘాలు పెట్టు నుంచి మినహాయింపు ఇవ్వాలని రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో వేయడం జరిగిందని కానీ ఇటీవల సుప్రీంకోర్టు వాట న్నిటినీ తోసిపుచ్చి, 2028 ఆగస్టు 30 నాటికి టెట్టు పాస్ కావాలని తీర్పు ఇచ్చిందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విద్యా హక్కు చట్టం లోని 23 (1) కి సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం పైన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒత్తిడి తేవాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం టెట్ నిర్వహణకు జనరల్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, కానీ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన టెట్ ను వేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పివి ప్రసాద్ సుధాకర్ లు డిమాండ్ చేశారు. అర్హత మార్కులు కూడా ఓసి బిసి అనే కాకుండా అందరికీ 40 శాతం అర్హత మార్కులు పెట్టాలని, సిలబస్ కూడా అందుకు అనుగుణంగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఆ రకమైన ఒత్తిడి పెంచడం కోసమే జూన్ 13 నుంచి ఎమ్మెల్యేలకు మంత్రులకు ఎంపీలకు వినతి పత్రాలు ఇస్తున్నామని, తదుపరి మండల కేంద్రాలలో నిరాహార దీక్షలు,జూలైలో జిల్లా కేంద్రంలో నిరాహార దీక్షలు, జూలై చివరి వారంలో రాష్ట్ర కేంద్రంలో నిరాహార దీక్షలు చేపడతామని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసు బేరర్లు సత్య ప్రకాష్, బాబా ఫక్రుద్దీన్, కిషోర్, రామకృష్ణుడు, లతీఫ్ ,సుజాత, ప్రతాప్,సంధ్య జ్యోతి,నాగ చిన్నమ్మ,నరసింహారెడ్డి, అరవింద్ కుమార్,మహమ్మ ద్ ఖాసిం,దస్తగిరి, బాలాజీ రావు,రమణ,చంద్రశేఖర్, గాజుల పల్లె వెంకటేశ్వర్లు తాతయ్య,నబి రసూల్ ,మల్లికార్జున, చిన్నయ్య, మిద్దె వెంకటేశ్వర్లు,మంగరాజు, రహీం,పాణ్యం ప్రతాప్,రామ పుల్లారెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

# విద్యార్థి సంఘాల నాయకులను రాయలసీమ యూనివర్సిటీ నుండి తొలగించడం అన్యాయం

**యూనివర్సిటీ లోకి విద్యార్థి సంఘాలు నాయకులని అనుమతించకుంటే రాయలసీమ యూనివర్సిటీ ని ముట్టడిస్తాం : అర్ఎస్ఏ**

**బండెల ఓబులేసు రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్**



**నంద్యాల,జూన్13.అక్షర టైమ్స్:-** ఈ సందర్భంగా బండెల ఓబులేసు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ లో జరిగే అన్యాయాలు అక్రమాలు, వీసీ యొక్క అరాచకాలు గురించి పోరాడుతున్న రిప్సప్ జిల్లా అధ్యక్షులు నాగరాజు పైన అక్రమ కేసులు ఎత్తి వేయాలి మరియు ఏఐఎస్ఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ ల ను రాయలసీమ యూనివర్సిటీ నుండి తొలగించడం చాలా దుర్మార్గమైన చర్య, అంతేకాకుండా, ఎన్నో ఏండ్లుగా ఉద్యమాలు చేస్తూ విద్యార్థుల కోసం వారి సంక్షేమమం కోసం పోరాడుతుంటే వారి పైన నిర్దాక్షిణ్యంగా వారిని తొలగించడం సరికాదని ఆయన అన్నారు.అంతేకాకుండా ప్రస్తుత రిజిస్టర్ విజయ్,కుమార్ నాయుడు,వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా,వున్నప్పుడు ల్యాబ్ పరికరాల్ కొనుగోలు పై అవకతవకలు లక్షలు లో ఖర్చులు, ఇతర బిల్లులు లో అవకతవకలు జరిగాయి. దేశంలో ఎక్కడ లేని యూనివర్సిటీ లోని ఓ కాంట్రాక్టు ఉద్యోగికి 95వేల రూపాయలు జీతం ఇవ్వడం.నిబంధనలు కు విరుద్ధం గా యూనివర్సిటీ పరిధిలో ని,6 బిఇడి కాలేజీ ల కు బినామీ గా ఉండడం ,వర్సిటీలో ని పురుషులు వసతి గృహం లోని ఓ బ్లాకు కు జీం3 అనుమతి తీసుకొని బిల్లులు మంజూరు చేసుకొని జీం2నిర్మించి ఆ సొమ్మును కాజేయడం జరిగింది. కాబట్టి రాయలసీమ యూనివర్సిటీ లో జరిగిన అక్రమాలకు కేరఫ్ అడ్రస్ గా నిలిచి న యూనివర్సిటీ వీసీ మరియు రిజిస్టర్ పైన చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రి వర్యులు టీజీ భరత్ కూడా లెటర్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీబీ కి విచారణ చేయాలనీ సిఫార్సు లేఖ వ్రాయడం జరిగింది.కావున రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో జరిగిన అక్రమలను బయట కు తీసి వాటి విచారణ జరిపించాలని కోరిన విద్యార్థి సంఘాల నాయకులు ను యూనివర్సిటీ నుండి తొలిగించడం ఖండిస్తూ అదేవిదంగా వారిని తిరిగి మళ్లీ యూనివర్సిటీ లోకి తీసుకోవాలని లేని పక్షంలో రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాయలసీమ యూనివర్సిటీ ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రమేష్, భాను, రవి, కేశవ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేయడం తగదు

**టెట్ రద్దుకై చట్ట సవరణకు కృషి చేయాలి**

**పిఆర్సీ అమలు,సిపిఎస్ రద్దుపై స్పందించాలి**

**యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా**




**బద్వేల్,జూన్13.అక్షర టైమ్స్:-** ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం మాట తప్పిందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు విమర్శించారు.శనివారం కడపలోని యుటిఎఫ్ భవన్ లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష హోదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలిచ్చారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను నిర్ణీత గడువులోగా చెల్లిస్తామని, డిఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లయినా హామీల అమలులో చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లయిందని, అయినప్పటికీ పిఆర్సీ కమిషన్ ను ఏర్పాటు చేయడంలో తీవ్ర తాత్సారం చేస్తున్నదని విమర్శించారు. పిఆర్సీ అమలుకు నోచుకోకపోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అధికారం చేపట్టిన ఆరు మాసాలలోగా చెల్లిస్తామన్న ఆర్థిక బకాయిలు, రెండేళ్లయినా పూర్తి చెల్లింపులకు నోచుకోలేదన్నారు. కేవలం 9,500 కోట్ల బకాయిలు మాత్రమే చెల్లించి, ఉద్యోగుల బకాయిలన్నింటిని చెల్లించినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని, ఇంకా 30 వేల కోట్ల పైబడిన బకాయిలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. గత వైసిపి ప్రభుత్వం రివర్స్ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కొద్ది మేరకు ఆర్థిక బకాయిల్ని చెల్లించినప్పటికీ పూర్తిస్థాయిలో చెల్లింపులు చేపట్టకపోవడం తగదన్నారు. ఆర్థిక బకాయిలపై రోడ్ మ్యాప్ ప్రకటించి నిర్ణీత గడువులోగా బకాయిలను చెల్లించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోతే పోరాటమే శరణ్యమన్నారు. పాలకవర్గాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక రకంగా, అధికారపక్షంలోకి రాగానే మరోరకంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై మొసలి కన్నీరు కార్చిన కూటమి పెద్దలు గద్దెనెక్కగానే ఉద్యోగుల సమస్యలను విస్మరించడం ఏంటని ప్రశ్నించారు. సకాలంలో డిఏలు చెల్లించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో ప్రశ్నించిన కూటమి పెద్దలు నేడు నాలుగు డిఏ లను పెండింగ్లో ఉంచడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న కూటమి నేతలు ఆ వైపుగా ఒక్క అడుగు కూడా వేయకపోవడం దుర్మార్గమన్నారు. కరోనా మహమ్మరితో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల ఉన్న వైఖరిని తేటతెల్లం చేస్తున్నదన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులు లేవన్నారు. ప్రభుత్వం జారీచేసిన హెల్త్ కార్డులు చెల్లని రూకలా ఉన్నాయన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీంకోర్టు ఆదేశాలపై పార్లమెంటులో చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతతో దోమల నివారణ

**సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ**



**బద్వేల్,జూన్13.అక్షర టైమ్స్:-** పరిసరాల శుభ్రతతోనే దోమలు నివారణ అవుతాయని సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ అన్నారు. గోపవరం మండల పరిధిలోని డాక్టర్ అంబేద్కర్ బాలికల గురుకులం స్కూలులో దోమల నివారణకు ఏసియన్ స్ప్రేయింగ్ జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ వేసవి సెలవులలో తమ పరిధిలోనున్న ప్రతి హాస్టల్లో స్ప్రేయింగ్ చేయడం జరిగింది. పరిసరాలను శుభ్రంగా నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. దోమలను లార్వాదశలోనే నివారించాలన్నారు .గ్రామ, పట్టణాలలో లార్వా, ఫీవర్, డయేరియా పై ప్రతిరోజు వైద్య సిబ్బంది, తాము సర్వే నిర్వహిస్తున్నమన్నారు. అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని గాంధీనగర్ సూపర్వైజర్ శివరామిరెడ్డి అన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత భోజనానికి ముందు హ్యాండ్ వాష్ చేయిస్తున్నామన్నారు. విద్యార్థినులలో ముఖద్వారా క్యాన్సర్ రాకుండా ,వారికి హెచ్ పీవీలను వేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భానుమతి, హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు, వెంకటసుబ్బయ్య, స్కూల్ సిబ్బంది, వైద్య సిబ్బందిలో పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన భాగవత సప్తాహం

**శ్రీ దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు**





**వేంపల్లె,జూన్13.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలోని శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వహించిన భాగవత సప్తాహం శనివారంతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా మంత్రపుష్పం, కలశపూజ, కలశ ప్రదక్షిణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు పులివెందుల భాగవత భక్త సమాజం అధ్యక్షులు చిన్న శివారెడ్డి, ఉపాధ్యక్షులు పాపిరెడ్డి తెలిపారు. ఏడు రోజుల పాటు నిర్వహించిన భాగవత సప్తాహంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పారాయణాలు భక్తుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం భాగవత భక్త సమాజం సభ్యులను రవికుమార్ రెడ్డి, ఆయన కుమారుడు ప్రీతం కుమార్ రెడ్డి, కోడలు వైష్ణవి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుల కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ కంటే రెట్టింపు బంగారం ఆర్‌బీఐ కంటే ఎక్కువగా కొనుగోలు చేస్తూ రికార్డు సృష్టిస్తున్న కంపెనీ!



క్రిప్టో మార్కెట్‌లో ట్రేడింగ్ చేసేవారికి ఇది ఒక 'సేఫ్ హెవెన్' (సురక్షిత ప్రాంతం) లాంటిది. లాభాలను దాచుకోవడానికి.. ఉదాహరణకు, మీరు బిట్‌కాయిన్ కొన్నారు.. దాని ధర పెరిగింది. ఆ లాభం పోకుండా ఉండాలంటే, వెంటనే దానిని ఖూఋలోకి మార్చుకుంటారు.. ప్రపంచంలోనే అతిపెద్ద స్టేబుల్‌కాయిన్ జారీ చేసే క్రిప్టో సంస్థ 'టీథర్' తన గోల్డ్ రిజర్వ్‌తో ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరుస్తోంది. టీథర్ వద్ద ఉన్న బంగారు నిల్వలు ఇప్పుడు రికార్డు స్థాయిలో 132 టన్నులకు చేరుకున్నాయి. గత ఏడాది కాలంలోనే ఈ కంపెనీ తన బంగారు నిల్వలను రెట్టింపు చేసుకోవడం విశేషం.

## రికార్డు స్థాయిలో కొనుగోళ్లు:

ఈ ఏడాది మార్చి త్రైమాసికంలో టీథర్ సుమారు 6 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయగా, అంతకుముందు త్రైమాసికంలో ఏకంగా 27 టన్నుల బంగారాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ స్థాయిలో బంగారం సేకరించడంలో టీథర్.. భారతదేశ సెంట్రల్ బ్యాంక్ ఆర్‌బీఐ (=దీ×)ని కూడా మించిపోయింది. గతేడాది భారతీయ రిజర్వ్ బ్యాంక్ కేవలం 4 టన్నుల బంగారం కొనుగోలు చేయగా, 2024లో ఇప్పటివరకు 72.6 టన్నులను సేకరించింది. అయితే దేశాల సెంట్రల్ బ్యాంకులతో పోలిస్తే ఒక ప్రైవేట్ సంస్థ ఇంత భారీగా బంగారం నిల్వ చేయడం చర్చనీయాంశంగా మారింది.

## పాకిస్థాన్ కంటే రెట్టింపు:

టీథర్ వద్ద ఉన్న 132 టన్నుల బంగారం విలువ సుమారు 19.8 బిలియన్ డాలర్లు. మన పొరుగు దేశమైన పాకిస్థాన్ వద్ద ప్రస్తుతం కేవలం 65 టన్నుల బంగారం మాత్రమే ఉండగా, టీథర్ వద్ద దానికి రెట్టింపు నిల్వలు ఉన్నాయి. ఒకవేళ టీథర్ కనుక ఒక దేశం సెంట్రల్ బ్యాంక్ అయి ఉంటే, ప్రపంచంలోనే అత్యధిక బంగారు నిల్వలు కలిగిన టాప్ 20 దేశాల జాబితాలో నిలిచేది. టీథర్ అనేది అమెరికన్ డాలర్ విలువకు సమానంగా ఉండేలా రూపొందించిన ఒక స్టేబుల్‌కాయిన్. దీనిని 'డిజిటల్ డాలర్' అని కూడా పిలుస్తారు. ప్రస్తుతం మార్కెట్‌లో సుమారు 189.5 బిలియన్ డాలర్ల విలువైన టీథర్ టోకెన్లు చెలామణిలో ఉన్నాయి. కేవలం బంగారం మాత్రమే కాకుండా ఈ కంపెనీ వద్ద 7 బిలియన్ డాలర్ల విలువైన బిట్‌కాయిన్లు (దీఉషశీఱఅ) కూడా ఉన్నాయి.

## టెథర్ ఎలా పనిచేస్తుంది?

మీరు ఒక 'టెథర్' కాయిన్ కొనాలంటే, ఆ కంపెనీకి ఒక డాలర్ ఇవ్వాలి. వారు ఆ డాలర్‌ను తమ బ్యాంకు రిజర్వులో భద్రపరిచి, మీకు ఒక డిజిటల్ టోకెఇస్తారు. మీ వద్ద ఉన్న డిజిటల్ టోకెన్‌ను ఎప్పుడైనా తిరిగి ఇచ్చేసి, మీ డాలర్‌ను మీరు తీసుకోవచ్చు. ఇటీవలి వార్తల ప్రకారం, ఈ కంపెనీ తమ వద్ద ఉన్న డాలర్లకు భద్రతగా కేవలం నగదునే కాకుండా భారీగా బంగారం (+శీశ్రీ), బిట్‌కాయిన్లను కూడా నిల్వ చేస్తోంది.

## దీనిని ఎందుకు ఉపయోగిస్తారు?

క్రిప్టో మార్కెట్‌లో ట్రేడింగ్ చేసేవారికి ఇది ఒక 'సేఫ్ హెవెన్' (సురక్షిత ప్రాంతం) లాంటిది. లాభాలను దాచుకోవడానికి.. ఉదాహరణకు, మీరు బిట్‌కాయిన్ కొన్నారు.. దాని ధర పెరిగింది. ఆ లాభం పోకుండా ఉండాలంటే, వెంటనే దానిని ఖూఋలోకి మార్చుకుంటారు. ఒక దేశం నుండి ఇంకో దేశానికి డాలర్లు పంపాలంటే బ్యాంకుల ద్వారా చాలా సమయం పడుతుంది. అలాగే ఫీజులు ఎక్కువగా ఉంటాయి. కానీ ఖూఋ ద్వారా ప్రపంచంలో ఎక్కడికైనా నిమిషాల్లో పంపవచ్చు.

## దీనిని 'డిజిటల్ డాలర్' అని ఎందుకు అంటారు?

ఇది ఫిజికల్ నోటు రూపంలో ఉండదు. కేవలం కంప్యూటర్ కోడ్ రూపంలో (బ్లాక్‌చైన్ నెట్‌వర్క్‌పై) ఉంటుంది. కానీ దీని విలువ డాలర్‌తో సమానం కాబట్టి, దీనిని క్రిప్టో ప్రపంచంలో డిజిటల్ డాలర్‌గా పిలుస్తారు. టెథర్ అనేది ఒక ప్రైవేట్ కంపెనీ ద్వారా నిర్వహించబడుతుంది. ప్రభుత్వ సెంట్రల్ బ్యాంకులు జారీ చేసే కరెన్సీకి ఉన్నంత గ్యారెంటీ దీనికి ఉండదు. అయితే, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్రిప్టో లావాదేవీల్లో అత్యధికంగా వాడబడుతున్న కాయిన్ ఇదే. ఒక్క మాటలో చెప్పాలంటే క్రిప్టో ప్రపంచంలో ఎప్పుడూ విలువ తగ్గని, డాలర్‌తో సమానమైన కరెన్సీయే ఈ 'టెథర్ (USDT)µ.

# త్రీ వీలర్ ఎలక్ట్రిక్ స్కూటర్.. మైలేజీ చూస్తే ఆశ్చర్యపోతారు!



సురక్షితమైన, సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కోరుకునే వారికి ఈ మూడు చక్రాల ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక గొప్ప ఎంపిక. ముఖ్యంగా స్కూటర్ నడపడం కొత్తగా నేర్చుకునే వారికి, తక్కువ అనుభవం ఉన్నవారికి ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక.. ఈ రోజుల్లో ఎలక్ట్రిక్ స్కూటర్లు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. అంతేకాకుండా అన్ని వయసుల వారు సులభంగా, సౌకర్యవంతంగా నడపగలిగే మోడళ్లను కంపెనీలు పరిచయం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో హిందుస్థాన్ పవర్ కేలా సన్స్, స్కూటర్ నడపడం కొత్తగా నేర్చుకునేవారి కోసం, వృద్ధుల కోసం, సాధారణ స్కూటర్లు నడపడం కష్టంగా భావించే వారి కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒక ప్రత్యేకమైన మూడు చక్రాల ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఈ స్కూటర్‌కు రెండు వెనుక చక్రాలు ఉండటం వల్ల ఇది ఇతర స్కూటర్ల కంటే భిన్నంగా ఉంటుంది. దీని ప్రయోజనం ఏమిటంటే, దీనికి బ్యాలెన్స్ అవసరం లేదు. అందువల్ల ఈ స్కూటర్‌ను ఎవరైనా సులభంగా నడపవచ్చు. ఇది పాఠశాల విద్యార్థుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ ఈ స్కూటర్‌ను అత్యవసరమైనదిగా చేస్తుంది.

# వైసిపి కవ్వింపు చర్యలు శాంతి భద్రతలకు విఘాతం : గుడిసె ఆది కృష్ణమ్మ విమర్శ

**శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించే వారిపై ప్రభుత్వ పోలీస్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలి: గుడిసె ఆది కృష్ణమ్మ**





**ఆదోని,జూన్13.అక్షర టైమ్స్:-** మంత్రాలయం నియోజకవర్గం మాధవరం గ్రామంలో నిన్న చోటుచేసుకున్న వైసీపీ కవ్వింపు చర్యలు ప్రజాస్వామ్యానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ విమర్శించారు. ఈ నేపథ్యంలో గుడిసె ఆది కృష్ణమ మాధవరం గ్రామానికి చేరుకుని నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి తో పాటు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై జరిగిన సంఘటనలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆవేశాలకు లోనుకాకుండా సంయమనం పాటించాలని, పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే ముందుకు సాగాలని ఆమె సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించే వారిపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల భద్రతకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను పార్టీ సమర్థవంతంగా ఎదుర్కొంటుందని గుడిసె ఆది కృష్ణమ్మ స్పష్టం చేశారు. మాధవరం గ్రామంలో నెలకొన్న పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, పార్టీ శ్రేణులకు ధైర్యం చెప్పి వారికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు







**ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులు**


**వేంపల్లె,జూన్13.అక్షర టైమ్స్:-** ఆర్‌జీయూకేటీ ట్రిపుల్ ఐటీ 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు విడుదల చేసిన ప్రొవిజనల్ ఎంపిక జాబితాలో వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు సీట్లు సాధించారు. నందిబత్తిని శివకేశవ 575 మార్కులతో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి, ఎక్కలూరు పూజ 587 మార్కులతో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి, బి. పావని 574 మార్కులతో ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. ట్రిపుల్ ఐటీల్లో సీట్లు సాధించిన విద్యార్థులను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగాంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఉన్నత విద్యావకాశాలను అందిపుచ్చుకోవడం పాఠశాలలకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# హౌసింగ్ అక్రమాలపై ఉక్కుపాదం

**హౌసింగ్ శాఖ సమీక్ష సమావేశంలో అధికారులకు మంత్రి పార్థసారథి సీరియస్ వార్నింగ్**

**సెప్టెంబర్ నాటికి పెండింగ్ ఇళ్లు పూర్తి చేయాలి**

**స్వాహా చేసిన నిధుల రికవరీకి చర్యలు..**





**ప్రొద్దుటూరు,జూన్13.అక్షర టైమ్స్:-** గతంలో హౌసింగ్ శాఖలో జరిగిన అవకతవకలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది పేద లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. శనివారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.. స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి జిల్లా హౌసింగ్, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో.. హౌసింగ్ లేఅవుట్లలో గృహ నిర్మాణాల పురోగతి, పెండింగ్ పనులు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించిన మంత్రి, గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని స్పష్టం చేశారు. "గత ప్రభుత్వ హయాంలో కొంతమంది అధికారులు, సిబ్బంది చేసిన నిర్వాకం వల్ల పేదలు నష్టపోయారని.. పేదల కోసం కేటాయించిన నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు వస్తున్నాయి. జరిగిన ప్రతి అక్రమంపై విచారణ జరిపి స్వాహా చేసిన కోట్ల రూపాయలను తిరిగి రికవరీ చేయాలని మంత్రి ఆదేశించారు. మెప్మా మహిళా సంఘాలు, హౌసింగ్ నిర్మాణాలకు సంబంధించిన నిధుల వినియోగంపై వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ, ప్రజాధనం దుర్వినియోగం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు. బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని బొల్లవరం, రామేశ్వరం, మీనాపురం హౌసింగ్ లేఅవుట్లలో ఇంకా అసంపూర్తిగా

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తాం..




**రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**హౌసింగ్ పథకంలో అక్రమాలపై విచారణ**

**ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి..**

**బొల్లవరం హౌసింగ్ లేఅవుట్ పరిశీలన,**

**లబ్ధిదారులతో ముఖాముఖి**



**ప్రొద్దుటూరు,జూన్12.అక్షర టైమ్స్:-** పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వ హయాంలో హౌసింగ్ పథకం అమలులో చోటుచేసుకున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి అర్హులందరికీ న్యాయం చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. గురువారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని బొల్లవరం హౌసింగ్ లేఅవుట్‌ను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి సందర్శించిన మంత్రి అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "పేదలకు సొంత ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు.. వారి జీవితానికి భద్రత, గౌరవం అన్నారు. ప్రొద్దుటూరులో ఒక్క అర్హుడూ ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే మా సంకల్పం" అన్నారు. గతంలో హౌసింగ్ పథకం అమలులో అనేక అవకతవకలు జరిగాయని, లబ్ధిదారుల ఎంపిక, ప్లాట్ల కేటాయింపు, గృహ నిర్మాణాల నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా మెప్మా మహిళా సంఘాలకు సంబంధించిన నిధుల వినియోగంలో సుమారు రూ.48 కోట్ల మేర గోల్‌మాల్ జరిగినట్లు ఫిర్యాదులు అందాయని, వాటిపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పేదల కోసం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు.